నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-కనిగిరి : నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కనిగిరి ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి అన్నారు. గురువారం కనిగిరి మండలంలోని తక్కెళ్ళపాడు, మాచవరం, చీనీర్లపాడు గ్రామాల్లో ఉన్న ఎనిమిది నర్సరీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి నర్సరీ యజమానులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి తీసుకొని నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని విత్తనాల రసీదులు, నారు మొక్కల స్టాకు, కొనుగోలు అమ్మకం వంటి బిల్లులు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. నర్సరీలు రిజిస్ట్రేషన్ చేయించు కోపోతే సత్వరమే వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేకుంటే వాటిని రద్దు చేస్తామన్నారు. నర్సరీలో రైతులకు మొక్కలు విక్రయించే సమయంలో రసీదులు ఇవ్వాలన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం పట్టణంలోని దొరువు వద్ద సాగర్ జలాల సరఫరాను మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావుతో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా గురువారం పునుగోడు నుండి ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ల ద్వారా సాగర్ జలాలను కనిగిరికి రప్పించి ప్రజలకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐకు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై బ్రహ్మానాయుడుని కొనకన మిట్ల మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు సుము బాలచంద్రుడు గురువారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపాడు. ఎస్ఐకి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈయనతో పాటు పలువురు ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో జడ్పీ చైర్పర్సన్, మాజీ ఎమెల్యే

విశాలాంధ్ర-దర్శి : దర్శిలో జరిగిన శ్రీ కృష్ణ ష్టమి వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. చలివేంద్రం కొండ వద్ద కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టె కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. శివ ప్రసాద్‌రెడ్డి ఉట్టి కొట్టి అభిమానులు ఉత్సాహ పరిచారు. అనంతరం రాజంపల్లి గ్రామంలో వైకాపా నాయకులు రాగి పిండి అంకిరెడ్డి కుమారుని వివాహానికి చైర్ పర్సన్ వెంకాయమ్మ, శివ ప్రసాద్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-అర్ధవీడు : ఐటీడీఏ, డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని యాచవరం ప్రభుత్వ పాఠశాల నందు ఉచితవైద్య శిబిరం శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకులు దీన హెబ్సీబా, పి రంగాపుల్లారావు గురువారం తెలిపారు. ఒంగోలుకు చెందిన అమృత హార్ట్, అమ్మ చిల్డ్రన్ హాస్పటల్ల వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. గుండె, స్త్రీ సంబంధిత వ్యాధులు, బీపీ షుగర్, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తారని పేర్కొన్నారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4వరకు జరుగు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్నపురెడ్డి వివాహ మహోత్సవంలో మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తురకపాలెం గ్రామంలోగురువారం జరిగిన అన్నపురెడ్డి వారి వివాహ మహోత్సవంలో దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర హాజరయ్యారు. అన్నపురెడ్డి వెంకటరెడ్డి కుమారుని వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలతో పేరుపేరునా మాట్లాడుతూ పెండ్లిలో సందడి చేశారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, రజానగరం సర్పంచ్ ఎస్కే కాలేశావలి, వెలుగు వారి పాలెం సర్పంచ్ బ్రహ్మారెడ్డి, బొద్దికూరపాడు ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు జయరామిరెడ్డి, బెల్లంకొండ వారి పాలెం ఎంపీటీసీ గూడా సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు విష్ణు, దేవదానం, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలోని స్థానిక లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా, భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు, ఎంపీపీ భర్త గుమ పద్మజ యల్లేష్ ఆధ్వర్యంలో హరే కృష్ణ, నిమ్మయదాస్,లు దేవాలయాల వద్ద ఉట్టి కొట్టే దృశ్యాన్ని భక్తుల కోలాహలం నెలకొంది. మండల కేంద్ర అయినా దోర్నాలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీకృష్ణ వారి పవళింపు సేవ నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం పిల్లలు శ్రీకృష్ణుని వేషధారణలో అందంగా ముస్తాబయ్యారు. ఉట్టి కొట్టడం, శ్రీకృష్ణుని, రాధా వేషాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న గ్రామస్తులంతా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా సీఎం జగన్

- ఏపీజీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి
- ఏపీజీఈఎఫ్ జిల్లా నూతన అధ్యక్షునిగా ఎండ్లూరి చిట్టిబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల సిఎం జగన్ సానుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్‌పి సమావేశం హాలులో గురువారం ఎపిజిఇఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ప్రకటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సంఘం ఏర్పడిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటమే లక్ష్యంగా పెట్టుకుని సంఘం పనిచేస్తుందన్నారు. మరోవారం రోజులలో రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్ కానున్నారన్నారు. 2014 జూన్‌కు ముందు ఉద్యోగంలో చేరిన ఉద్యోగులందరూ పర్మినెంట్ కానున్నారన్నారు. ఇది కేవలం సంఘ విజయమన్నారు.

ఏపీజీఈఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా చిట్టిబాబు

ఎపిజిఇఎఫ్ జిల్లా కమిటీని ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి విడుదల చేశారు. జిల్లా చైర్మన్‌గా ఎండ్లూరి చిట్టిబాబు, కో చైర్మన్‌లుగా ఎస్‌కె జామ్ముముల్, రవి ప్రకాష్, మల్లికార్జున రెడ్డి, అమనుల్లా,వైస్ చైర్మన్లుగా డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, రాజేష్, పి కపిల్, పులి శ్రీనివాసులు,కన్వీనర్‌గా వెంకట్రామిరెడ్డి, సెక్రటరీ జనరల్‌గా ఆవుల రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పివి సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు, మోలతోటి భరత్, ప్రసాద్ రాజు, దివాకర్, జాయింట్ సెక్రటరీలుగా పి మధు, సిహెచ్ వెంయికటేశ్వర్లు,షేక్ జిలాని, కృష్ణారావు, వి హనుమంతరావు, పబ్లిక్ సెక్టార్ సెక్రటరీస్ భాస్కర్, రెహమాన్ ఖాన్, బొమ్ము శేఖర్, నాగరాజు, కె శ్రీనివాసరెడ్డి, ఈదర శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా కె ప్రభాకరరావు, ఇసి మెంబర్లుగా విజయలక్ష్మీ, ఏసోబు, కె శ్రీనివాసులు, కె పవన్ కుమార్, పి రహమాన్ ఖాన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవపాల్, ట్రెజరర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలోని 10వ బ్లాక్‌లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి, ఆయన సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కెపికి ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలకు వద్దకు వెళ్లి అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ లబ్ధిదారులతో మమేకమై జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అలాగే వారికి సంక్షేమ పథకాల కరపత్రాలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అంద జేశారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, వైస్ చైర్మన్ లు ఎస్‌కె. ఇస్మాయిల్, సిహెచ్. అంజమ్మ శ్రీనివాస్, వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తడికమళ్ళ బాల సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు దారివేముల హర్షిత బాబి, బుస్సెట్టి నాగేశ్వరరావు, దూదేకుల ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా పాఠశాలలు నిర్వహించే ప్రైవేటు పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్ కోరారు. గురువారం ఎంఈఓ ఉడుముల వెంకట నారాయణకు ఏఐఎస్ఎఫ్ తరఫున వినతి పత్రం అందించారు. కృష్ణాష్టమి సందర్భంగా ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటిస్తే కనిగిరి పట్టణానికి చెందిన చైతన్య, ఆక్స్ఫర్డ్, ఆదిత్య, ప్రగతి, ఎమ్ హెచ్ ఆర్ పాఠశాలను యధావిధిగా కొనసాగాని ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా రెండవ శనివారం ఆదివారాల్లో కూడా ప్రైవేటు పాఠశాలలు యధావిధిగా కొనసాగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగూర్ భాష, విజయకాంత్, ఏసుబాబు, గురు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా షాప్‌లో చోరీ

విశాలాంధ్ర-దర్శి : దర్శిలోని కురిచేడు రోడ్డులో గల కిరాణా షాప్‌లో గురువారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. కురిచేడు రోడ్డు లోని చెట్టు కింద బడి సమీపంలో గల కొత్త మాస్ సాయికి చెందిన హోల్ సేల్, కిరాణా షాప్‌లో దొంగతనం జరిగింది. షాప్ పైన రేకులును కత్తిరించి దొంగలు లోపలికి చోర బడ్డారు. షాప్‌లోని రెండు బస్తాలు సిగరెట్‌లు,

నాలుగు బస్తాలు బీడీలు, 40 గ్రాములు వెండి రూపాయలు దొంగలు ఎత్తు కెళ్ళి పోయారు. వీటి విలువ సుమారు లక్షన్నర రూపాయలు వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. దొంగలు షాప్‌లోకి ప్రవేశించి సిసి కెమెరా వైర్లు కట్ చేసి, హార్డ్ డిస్క్‌ను ఎత్తు కెళ్ళి పోయారు. గత ఆరు నెలలు వ్యవధిలో ఈ షాప్‌లో దొంగతనం జరగటం ఇది మూడో సారి. దర్శిలో వరుస దోపిడీలు జరగడంతో షాపుల యజమానులు ఆందోళన చెందుతున్నారు.

రేపటి నుంచి జేసీఐ వారోత్సవాలు

విశాలాంధ్ర -ఒంగోలు : జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో జెసి వారోత్సవాలు 2023 సెప్టెంబర్ 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు కాపు కళ్యాణ మండపం ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరుగునని ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9 తేదీ ఉదయం 10 గంటలకు జేసి వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం ఉంటుందని అనంతరం మెడికల్ క్యాంపు సీనియర్ సిటిజన్ సన్మాన కార్యక్రమం బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు ఉంటాయని అలాగే వారం రోజులు పాటు ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు క్లాసికల్, వెస్ట్రన్ నృత్య పోటీలు ఉంటాయని అలాగే సెప్టెంబర్ 15వ తేదీ జెసి వారోత్సవాల ముగింపు ఉంటుందని ఈ సందర్భంగా కమల పత్ర అవార్డు ఈ ఆటల పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని జె సి వీక్ చైర్మన్ జాహ్నవి జనార్ధన్ తెలియజేశారు కనుక నగరంలోని కళాకారులు క్రీడాకారులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు పూర్వ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు అందరూ పాల్గొన వలసిందిగా హృదయపూర్వక ఆహ్వానం అని జెసి ఒంగోలు ప్రెసిడెంట్ పి.రామాంజనేయులు తెలిపారు. కార్య నిర్వహణ జెసి సెక్రెటరీ ఎస్ మాల్యాద్రి జెసి వీక్ కో చైర్మన్ కె శివకోటి రెడ్డి, జెసికె వరుణ్ కుమార్, జెసి వి.రవీంద్ర, జెసిబి శ్రీకాంత్, జెసి ఎస్ పార్థసారథి కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారని అలాగే వారోత్సవాల కోఆర్డినేటర్‌గా ఆత్మకూరు బ్రహ్మయ్య వ్యవహరిస్తారని తెలిపారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం

విశాలాంధ్ర -ఒంగోలు: దేశంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పేర్కొన్నారు భారతదేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర సంవత్సరం అయినా సందర్భంగా జోడుయాత్రకు సంఘీభావంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రకాశం భవనం వద్దనుండి అద్దంకి బస్టాండ్, బస్టాండ్, కర్నూలు రోడ్ బైపాస్ కూడలి వరకు సంఘీభావ యాత్రను నిర్వహించారు.

అలరించిన విద్యార్థుల కోలాటం

విశాలాంధ్ర-దర్శి : శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వెంకటచలం కొండ వద్ద గల గోశాలలో గురువారం విద్యార్థులు కోలాటం ప్రదర్శన చేశారు. దర్శి ప్రశాంతి పాఠశాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. శ్రీ కృషుని వేష ధారణలో విద్యార్థులు చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకుడు రిటైర్డ్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం డైరెక్టర్ బసవయ్య, ప్రకాశం జిల్లా బిజెపి లీగల్ సెల్ కో కన్వీనర్ పత్తి బసవేశ్వరరావు, రిటైర్డ్ తహసీల్దార్ బాల రంగయ్య పాల్గొని వేడుకలను నిర్వహించారు.

ఫ్యాన్‌లు బహూకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మేడా లక్ష్మీదేవి సుబ్బారావుల 4వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా బుధవారం పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు వారి జ్ఞాపకార్థం వారి కుమా రులు

ఎంఎస్ఎంఈ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, వెంకట హరికృష్ణ, శ్రీనివాస కుమార్‌లు ఫ్యాన్లను బహూకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే భాను మేడా లక్ష్మీదేవి సుబ్బారావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒంగోలు అభివృద్ధి పాలకులకు పట్టదా..

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర అభివృద్ధి పాలకులకు పట్టదా అని బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ వైవి యోగయ్యయాదవ్ ప్రశ్నించారు. స్థానిక కేశవరాజు గుంట చిన్న మల్లేశ్వర కాలనీ మూడో డివిజన్లో ఒకటవ మండల అధ్యక్షుడు పల్లిబోయిన మధు యాదవ్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైవియోగ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకుని వారితో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా యోగ యాదవ్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడి 24 సంవత్సరాల అయినప్పటికీ ఇక్కడి ప్రజలకు స్మశానం లేకపోవడం అనేది దురదృష్టకరమని ఇక్కడి నుండి ముక్తి నూతలపాడు స్మశానానికి పోవడం అనేది చాలా బాధాకరంగా ఉందని ఇన్ని సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలు నిద్రపోతూ ఉన్నాయాఅని ప్రశ్నించారు ఇప్పటికైనా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ కాలనీవాసులకు తక్షణమే స్మశాన వాటిక నిర్మించవలసిందిగా బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. కాలనీలో అనేకమందికి ఇళ్ల పట్టాలు లేక అద్దె ఇంట్లో ఉండేటువంటి పరిస్థితి ఉంది కనుక తక్షణమే నూతనంగా ఇళ్ల స్థలాలకు కొన్న భూముల్లో ఇల్లు లేని పేద వారందరు కూడా తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి అదేవిధంగా ఈ కాలనీలో పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఒంగోలు నగరాన్ని, నగర శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు వైవి గౌతమ్ అశోక్, అల్లరి రామయ్య, పిన్నింటి తిరుమల, పెట్లూరి ప్రసాద్, ఎండేటి శ్రీనివాసరావు యాదవ్, దొరబాయ్ అంజి, గొల్ల నాగేంద్రమ్మ, కొండా బత్తిన కవిత, మరియు కాలనీవాసులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్కే మౌలాలిని అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తర్లుపాడు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపా ధ్యాయులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తర్లుపాడు మండలం, కలుజువ్వల పాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా పని చేస్తున్న ఎస్.కె మౌలాలికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ఉపాధ్యాయుడుగా గుర్తించి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగింది. దీంతో మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కుందురు నాగార్జున రెడ్డి ప్రధానోపాధ్యాయుడి ఎస్కె మౌలాలిని అభినందిస్తూ దృశ్యాలువతో సన్మానించారు. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వీరందరూ ఇంకా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తూ అవార్డు గ్రహీతలందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తర్లుపాడు మండలం విద్యాశాఖ అధికారి 2 అచ్యుత సుబ్బారావు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఏపీఎం వెంకటయ్య

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పాడిపరిశ్రమ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్డీఏ వైఎస్సార్ కెపి ఏపీఎం నూనె వెంకటయ్య అన్నారు. మండలంలోని చౌటపాచర్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపై అవగాహన, ఋణమేళా నిర్వహించారు. ఏపీఎం వెంకటయ్య మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం కింద 45 సంవత్సరాల నుండి 60సంవత్సరాల వయస్సుగల ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో పాటు, జగనన్న పాలవెల్లువలో ఆసక్తికలిగిన మహిళలకు బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి ద్వారా రుణాలు మంజూరుచేసి గేదెలను ఇప్పిస్తామన్నారు. ఎంపిడివో మరియదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న పాలవెల్లువ పథకంలో ఉన్న లబ్ధిదారులకు ఎర్రగొండ పాలెం సొసైటీ బ్యాంక్ రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా వుందని, మహిళలు పాడిపరిశ్రమ యూనిట్లు పెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పశు వైద్యాధికారి నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రతిగ్రామంలో మహిళలు పాల ఉత్పత్తి సంగాలుగా ఏర్పడాలన్నారు. ఎప్పుడైతే మహిళలంతా సంఘా లుగా ఏర్పడి పాలు సేకరించి ఒక యూనిట్ గా అమూల్ సంస్థకు పోయటం ద్వారా గిట్టుబాటు ధర వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందా లాజర్, సర్పంచ్ బుజ్జిబాబు, మార్కాపురం ఆర్ ఐపి రమాదేవి, సొసైటీ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, పీఎస్ పాండురంగారావు, వలంటీర్లు, వీవోఎలు, రైతులు పాల్గొన్నారు.

శ్మశానాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దళితుల రాస్తారోకో

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని నాగులవరం రహదారిలో ఉన్న హిందు శ్మశాన వాటికను కొంత మంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారి నుండి కాపాడి ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ మునిసిపల్ కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటర్‌లో రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటికలో దళితులు మృతి చెందిన సందర్భంలో అక్కడ సమాధులు నిర్మిస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల కాలంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఆ స్థలంపై కన్నేసి ఆక్రమించుకొని వ్యాపారాలు చేయాలని కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణకు గురికాకుండా స్మశాన స్థలాన్ని కాపాడాలని ముంగమూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అలాగే ఈ శ్మశాన స్థలాన్ని కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కూడా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరంపై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు.

పెండింగ్ బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో పేరుకుపోయిన విద్యుత్ బకాయిల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యుత్ శాఖ ఏడిఈ కే పిచ్చయ్య అన్నారు. ముండ్లమూరు లోనే విద్యుత్ సబ్ స్టేషన్ లో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లు లు వసూలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న గృహాలు, వ్యవసాయ సర్వీసులు, ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బిల్లులు 70 లక్షల వరకు పేరు పోయాయని సిబ్బంది వీటిపై దృష్టి సారించి వసూళ్లకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వర్షాలు కురుస్తున్నందున విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కే ఇమ్మానియేల్ బాబు, ఎల్ఐ సాంబయ్య, లైన్ మాన్లు పివి ఆంజనేయులు, కోటేశ్వరరావు, సోమల నాయక్, మాసూం మస్తాన్, జేఎల్ఎం లు నాగరాజు, కొండలు, గురవయ్య, బాల ఎల్లమంద పాల్గొన్నారు.

మట్లెవారి వివాహ వేడుకల్లో ప్రముఖులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు బంగ్లాకు చెందిన మట్లే చిన్న హజరత్తయ్య, రత్తమ్మ దంపతుల కుమారుడు రాహుల్ యాదవ్, బోడవాడ గ్రామానికి చెందిన దొడ్డ యలమంద, నారాయణమ్మ దంపతుల కుమార్తె మానసల వివాహ మహోత్సవ వేడుకలు బుధవారం రాత్రి వైభవంగా జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు దంపతులు, చిన్న హుస్సేన్ రావు దంపతులు, నరసింహ రావు దంపతులు, గిడ్డయ్య యాదవ్ దంపతులు, గంగరాజు యాదవ్ దంపతులు, మోహన్ రావు దంపతులు, జాజుల కొండలరావు దంపతులు, బైరుబోయిన మహేష్ దంపతులు, మోరు బోయిన చలపతి దంపతులు, దారపనేని సుబ్బారావు, యర సింగ్ రాయుడు, పచ్చావా బాబు, తెలజల ప్రసాద్, పోకనాయుడు, చెనికల మాలకొండయ్య (వెంగమాంబ ఆటో ఫైనాన్స్ ఒంగోలు) చావా సుబ్బారావు, రెక్కల రమణారెడ్డి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి), రాయవరపు మల్లికార్జున చౌదరి హెచ్ఎం పాడు టిడిపి మాజీ మండల అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఖాజా రహమతుల్లా,(ఫిష్) టిడిపి టౌన్ అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, గుదే నాగేశ్వరరావు, పిన్ని బోయిన ఓబుల్ రాజు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఓబులు నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : కాపు సంఘ నాయకులు, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు వల్లంశెట్టి ఓబుల నాయుడు ఈ నెల 4వ తేదీన గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గురువారం వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి ఓబుల నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీను, నీరుకట్టు రసూల్ తదితరులు ఉన్నారు.

మితికల పోలయ్యకు నివాళులర్పించిన గంగసాని, పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కందులవారిపల్లి గ్రామానికి చెందిన మితికల పోలయ్య ఇటీవల మృతిచెందారు. ఆయన దశదినకర్మ గురువారం కందులవారిపల్లిలో జరిగింది. వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైసీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ భాష, జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొని పోలయ్య చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు.

అమూల్ పాడి రైతులకు రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో అమూల్ పాల కేంద్రాలకు పాలు పోసే పాడి రైతులకు లక్షరూపాయల నుండి రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తామని పిడిసిసి బ్యాంక్ మేనేజర్ యోగేశ్వరరావు అన్నారు. మండలంలోని జమ్మలమడక సచివాలయం వద్ద గ్రామ సర్పంచి నలమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జగనన్న పాల వెల్లువ రుణమేల నిర్వహించారు. ఎంపీడీవో ఎన్‌వివిఎల్ హనుమంత రావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు గ్రూపుల్లో ఉండి ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వైకెపి ఎపిఎం ఎం హనుమంతరావు మాట్లాడుతూ రుణ మేళాలో 80 మంది నీ ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఆవుకు 45000 కొనుగోలు మేత దాన కొరకు 30000 ఇవ్వనున్నామన్నారు. గేదకు 40 వేల రూపాయలు మేత దాన షెడ్డు కు ఇస్తామన్నారు. గేద కొను గోలుకు 1, లక్ష 3వేల నుండి రెండు లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి కాశిరెడ్డి, సిసి పి గురవయ్య. రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు రహమత్‌కు ప్రశంసలు

విశాలాంధ్ర-కంభం : బృహత్తర బాధ్యతలే గురువుకు గుర్తింపునిస్తాయని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శిరీష పేర్కొన్నారు. స్థానిక పార్కు వీధిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న షేక్. రహమత్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న సందర్భంగా గురువారం పాఠశాలలో బారీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రసూల్ బేగ్ మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయతకు కట్టుబడే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారనీ, సమయస్ఫూర్తి, సద్భావనలు ఉపాధ్యాయులకు వన్నెతెస్తాయని అన్నారు. బహుముఖ ప్రజ్ఞ కలిగిన గురువును గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించడం అభినందనీయమంటూ ప్రశంసించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు వారి వారి స్వీయ అనుభవాలను వివరిస్తూ, ఉపాధ్యాయుడు రహమత్ బోధనా తీరును, విద్యార్థుల పట్ల వైఖరిని గుర్తు చేసి ప్రశంసల జల్లు కురిపించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్తమ గురువును, శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించి గురు దక్షిణగా చిరు కానుకలను అందించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ. మురళీమోహన్, ఉపాధ్యాయులు కాశింబాషా, అమినాభి, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డికి మాతృవియోగం

నివాళులర్పించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు నాయకులు, అధికారులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారికట్లలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీని వాసులు రెడ్డి మాతృమూర్తి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల వెంకటరెడ్డి సతీమణి ఉడుముల ఆది లక్ష్మమ్మ 92 బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆమెకు కుమారులు కృష్ణారెడ్డి జగన్ శ్రీనివాసులురెడ్డి రామ నారాయణరెడ్డి గురువారెడ్డి కుమార్తె ఉన్నారు. ఆదిలక్ష్మమ్మ మరణ వార్త తెలుసుకున్న శ్రీనివాసులురెడ్డి అల్లుడు మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి కెపి కొండారెడ్డి కనిగిరి మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముక్కు కాశిరెడ్డి డిసిటి. జివి నారాయణరెడ్డిలు ఆది లక్ష్మమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మురళీకృష్ణ జెడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైసీపీ మండల కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ సూరవరం పెద్ద వెంకటరెడ్డి పొదిలి మార్కాపురం మండలాల పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధికారులు నాయకులు శ్రేయోభిలాషులు ఉడుముల బంధుమిత్రులు లక్ష్మమ్మ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి సానుభూతిని తెలిపారు. చిన్నారికట్ల గ్రామంలో ఆమె అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు.

శ్రీ కృష్ణాష్టమి జయంతి ఉత్సవాల్లో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీకృష్ణాష్టమి ఉత్సవాల్లో గురువారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ పూజారిలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఓ వెంకటయ్య యాదవ్, ట్రెజరరీ చల్లా రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, వేణుగోపాల్, జంగాల బాలయ్య, బాల గురవయ్య,గంగుల పోలరాజు, కౌన్సిలర్లు చంద్రశేఖర్ యాదవ్, బిల్లా రమేష్ యాదవ్, టిడిపి నాయకులు పెద్దన్న, జాకీర్ భాష, పెద్ద భాష,కమిటీ సభ్యులు, తదితరులు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా క్రిష్టాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలో క్రిష్టాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీ క్రిష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడుకి ప్రత్యేక పూజలు చేసి ముద్దులొలికే తమ చిన్నారులకు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలు వేసి తల్లిదండ్రులు ఆనందపడ్డారు. చిన్నారులకు శ్రీకృష్ణుని వేష ధారణలతో తమ ఇళ్లల్లో సందడి వాతావారణం నెలకొంది. మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు శ్రీకృష్ణుని, గోవులను పూజించారు.

చంద్రబాబును కలిసిన మాధవరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మౌమిత ఫౌండేషన్ అధినేత బాదం మాధవరెడ్డి గురు వారం కలిశారు. అనంత పురం జిల్లాలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్య క్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. చంద్రబాబుని అనంత పురంలో మాధవరెడ్డి కలిశారు. గత కొంత కాలం నుండి దర్శి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మాధవరెడ్డికి 2019లో దర్శి వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారు. కొన్ని కారణాలు వలన ఆయన పోటీ చేయలేదు. అప్పట నుండి పార్టీకి దూరంగా ఉంటువున్నారు. ప్రస్తుతం ఆయనకు దర్శి టీడీపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతుంది. ఆయన అభిమానులు నియోజకవర్గంలో టీడీపీ నేతలు ఫోటోలుతో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరిగింది. దర్శి టిడిపి టికెట్ మాధవ రెడ్డి కె నని ఆయన అభిమానులు ప్రచారం ఊపు అందుకుంది. దసరా తర్వాత నియోజకవర్గం బాధ్యతలు చెప్పడతారని దర్శిలో ప్రచారం జోరు అందుకుంది.

జాతీయ సేవా రత్న పురస్కారం అందుకున్న యోగా టీచర్

విశాలాంధ్ర-గిద్దలూరు : అఖిలభారత ఎన్జీవోస్ సంక్షేమ సంఘం,కేబిఆర్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎన్జీవోలు కలిగి సేవ చేస్తున్న అందరికీ అవార్డ్ దుస్సాలువతో పాటు గుంటూరులో సత్కరించడం జరిగినది. అందులో భాగంగా గుంటూరు రాలేనివారికి గిద్దలూరులోని సంజీవిని అనాథ వృద్ధాశ్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డికి జాతీయ సేవా రత్న పురస్కారంతో అవార్డ్ దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. కె బి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.బాలరాజు సన్మానం అనం తరం మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక సంస్థలో శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు సారథ్యంలో సేవ చేయడం బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు అదృష్టవంతులన్నారు. ఆయన అసామాన్య సేవలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. యోగాతోపాటు అనాథలకు అవసరమైనవి అందిస్తున్నారన్నారు. అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, దీనస్థితిలో ఉన్న అనాథలను వృద్ధాశ్రమాలలో చేర్పించడం, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దాతల సహాయంతో విద్యాసామాగ్రి అందించడం లాంటి సేవలు చేస్తున్న ఆయనకు కెబిఆర్ ఫౌండేషన్ తరపున జాతీయ సేవారత్న పురస్కారం అందించినందుకు మా ఫౌండేషన్ తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు నన్ను గుర్తించినందుకు కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయిన కొడవటికంటి బాలరాజుకు ఆయన అభినందనలు తెలిపారు. చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కమతం రమేష్, కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె బాలరాజు, సంజీవిని అనాథ వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్..అన్నదానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని దర్శి పెద్దమస్తాన్ నగర్‌లో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు 2500 మంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తోట మల్లీశ్వరి,దేవస్థాన కమిటీ సభ్యులు,తోట నారాయణ, పారే ధనుంజయ, శ్రీ కృష్ణ సర్వజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అబ్దుల్ అమానుల్లా మృతి బాధాకరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని జమేదారుపేటకు చెందిన మాజీ సైనికుడు అమానుల్లా గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు సభ్యులతో కలసి అమానుల్లా భౌతికయానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు హృదయ రాజు,సెక్రటరీ తోట దుర్గారావు,మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు,జెట్టి జోసెఫ్, వల్లూరి భావన్నారాయణ ఉన్నారు.

ఎరువుల నిల్వలను తనిఖీ చేసిన ఏవో

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లి, చట్టిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల గోడౌన్లలో నిల్వలను మండల వ్యవసాయధికారి విజయ భాస్కర్‌రెడ్డి గురువారం తనిఖీ చేసారు. ఇప్పటి వరకు గిద్దలూరు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు 320మెట్రిక్ టన్నుల ఎరువులు రావడం జరగగా అందులో 116 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకం జరుగగా, ప్రస్తుతం 204 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయని, రైతులకు కావలసిన అన్ని ఎరువులు యూరియా, కాంప్లెక్స్, పోటాష్ ఎరువులు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. గత 4-5 రోజుల్లో కురిసిన వర్షాలకు రైతులు ఖాళీగా ఉన్న అన్ని పొలాలు పంటలు వేయుటకు సిద్ధంగా ఉన్నారని, అదేవిదంగా రైతులకు కావలసిన ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 8250 ఎకరాలు సాగు చేయగా 6280 ఎకరాలు ఈ-పంట నమోదు చేయడం జరిగింది. ఇంకా ఇప్పటి వరకు పంట నమోదు చేసుకోని రైతులు ఈ నెల 15వ తేదీ వరకు ఈ-పంట నమోదు చేసుకొనుటకు అవకాశం ఉన్నదని కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వివాహ వేడుకల్లో నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని గురువారం పవిత్ర ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న దాసరపల్లె వారి వివాహా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దళిత నాయకులు కనిగిరి మండలం ఎంపీపీ దంతులూరి ప్రకాశం హెచ్‌ఎంపాడు మండల దళిత నాయకులు కత్తి తిరుపాలు, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వేల్పుల రాజశేఖర్,కొండయ్య, సుంకిశాల కృపయ్య, గుడిపాటి రంగ నాయకులు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కర్లపాలెం : పౌష్టికాహారం తీసుకోవటం వలన పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మార్కెట్ యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి తెలిపారు. కర్లపాలెంలో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాలు జరిగాయి. సీడీపీవో శైలజ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారంను తీసుకోవాలని సూచించారు. సంప్రదాయంగా తక్కువ ఖర్చులో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాల్లో అధికంగా ప్రొటీన్లు ఉంటాయన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను వారు పరిశీలించారు.

ఆశీర్వదించండి...అండగా ఉంటా

వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని ఆదరిస్తే మరింతగా నా వంతు సాయంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు బేతని కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించి బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ బాండ్ పత్రం అందజేశారు. వేగేశన మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని తోబుట్టువుగా ఆదరించాలని కోరారు. టీడీపీ దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తే దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి పథకాలు నిలిపేసి దళితులకు తీరని ద్రోహం చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత వాడలలో సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా కొరకు పైప్ లైన్‌లు ఏర్పాటు చేసి అంబేద్కర్ భవన్ నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం భవనం నిర్వహణకు నిధులు ఇవ్వక మూలన పడేశారని విమర్శించారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు, వార్డ్ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్, నాయకులు కాపూరి శ్రీనివాసరెడ్డి, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ,బొడ్డు గోవిందు,కాలింత దిలీప్, పరిశా రమేష్ గౌడ,కొల్లూరి వెంకట్రావు,సూరగాని శేఖర్, ధారా అశోక్, అంకాల శ్రీను,కుట్టుబోయిన రమేష్ బాబు, రావుల వీరు బ్రంహం, మద్దాల ముసలయ్య, సూరగాని మురళి, తాహేర్, జోషి, యోనయోసోబు, మహిళా నాయకులు పల్లం సరోజిని, సుజాత,రాణి, వేమవరపు సుజాత,రుక్మిణి, నవనితం,రమాదేవి,రజనీ, మరియమ్మ, లక్ష్మి,కుమారి,తదితరులు పాల్గొన్నారు.

తరలిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా యాత్రకు సంఘీభావంగా బాపట్లలో కేంద్ర మాజీమంత్రి జెడీ శీలం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘీభావ యాత్రలో పాల్గొనడానికి చీరాల నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీనే దేశాన్ని,రాష్ట్రాన్ని కాపాదుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.ఇప్పటి భాజపా నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నదన్నారు. మణిపూర్ ఘటనలు ఇంతవరకు అదుపులోకి రాలేదన్నారు.ముక్కోణం పార్క్ సెంటర్లో ఉన్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో దేవరపల్లి రంగారావు, అరవింద్ పాల్గొన్నారు.

శివాలయానికి బ్రహ్మకపాలం ఏర్పాటు

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని కుచెల్లపాడు గ్రామంలో గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ పు:ననిర్మాణం గ్రామస్తులచే శరవేగంగా రాతితో నిర్మాణం జరుగు తుంది. రాతి కట్టడం పూర్తయిన పిదప ఆలయానికి బ్రహ్మకపాలం ఏర్పాటును గురువారం ఉదయం 11 గంటల 20 నిమిషాలకు ఆలయ అర్చకులు భక్తుల సమక్షంలో వైభోగంగా మంత్రోచ్చారణతో బ్రహ్మకపాలం ఏర్పాటు చేశారు.ఎంతో పురాతనమైన ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు,సిద్ధి వినాయక విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సౌజన్యంతో పునర్నిర్మాణానికి నడుంబిగించారు. అందులో భాగంగా రాతి కట్టడం పూర్తిచేసి బ్రహ్మకపాలం నిర్మించారు.అనంతరం ఆలయ శిఖరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు నాగలింగం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,ఆలయ కమిటీ కార్యదర్శి తాడికొండ సుధీర్ బాబు, ట్రెజరర్ సోమరవుతు రామకోటేశ్వరరావు,కమిటీ సభ్యులు విష్ణు మొలకల ఆంజనేయులు, తాడికొండ రవికిరణ్, తులసి భగవాన్, గోపాలరావు, గోపాలకృష్ణ, తులం రమేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దళితుల భూములు దళితులకే ఇవ్వండి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కూకట్లపల్లి గొర్రెపాడు గ్రామానికి చెందిన దళిత రైతులకు చెందిన భూములను దళితుడికే ఇచ్చి వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాసరావు కోరారు.గురువారం కూకట్లపల్లి గొర్రెపాడు భూముల విషయమై బల్లికురవ తాసిల్దార్ రవికుమార్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ప్రభుత్వం గతంలోని అసైన్మెంట్ డీకే పట్టాలు మంజూరు చేశారని,కొంతమంది పెత్తనదారులు దళితుల భూముల ఆక్రమించుకొని రెవెన్యూ రికార్డులు మార్చేసి భూములను అనుభవిస్తున్నారన్నారు. తక్షణమే దళితులకు న్యాయం చేయాలని ఆయన తాసిల్దార్ కోరారు.రైతుల పొలాలకు సంబంధించిన ఒరిజినల్ పట్టాలు,డాక్యుమెంట్స్ తీసుకువస్తే చట్టపరంగా విచారణ జరిపించి న్యాయం చేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జంగం సిద్ధార్థ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ రూరల్ : గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గత నెల 31 తేదిన జరిగిన జిల్లా అథ్లెటిక్ మీట్‌లో బాపట్ల మండలం కొండుభొట్లపాలెం గ్రామానికి చెందిన జంగం సిద్దార్థ పాల్గొని అండర్-20 విభాగంలో జావలిన్ త్రో,షాట్ ఫుట్ రెండు క్రీడల్లో ప్రథమ స్థానం సాధించాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు జంగం సిద్దార్థను గురువారం అభినందించారు. ఈ నెల 21వ తేదీన ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిల్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండుభొట్లపాలెం మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ సిపి నాయకులు జంగం భాగ్యలక్ష్మి, రామారావు, పల్లప్రోలు శంకర్,మామిడాల ఆదిశేషు పెద్ది,హరిబాబు పర్వతిరెడ్డి శ్రీనివాసరావు ఉమ్మారెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వేమూరు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ప్రభాకర్ రెడ్డి సూచించారు. వేమూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. కాలనీ వాసులుతో మాట్లాడి పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామంలో బ్లీచింగ్ చల్లి పరిసరాల పరిశుభ్రతపై వివరాలు అందించారు. వారితోపాటు సబ్ డివిజనల్ మలేరియా అధికారి పున్నారెడ్డి, గ్రామ కార్యదర్శులు భూపతిరెడ్డి,నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్‌లో ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దార్ నెహ్రూ బాబు,ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్లపట్ల ఐసీడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమన్నారు.